అక్రమ నిర్మాణంపై

చర్యలు తీసుకోవాలి

చిక్కడపల్లి, సెప్టెంబర్ 19: అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ టీఆర్టీ కాలనీలో నిబంధలకు చేపడుతున్న బహుళ అంతస్తుల నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు తగరం అనిల్ కుమార్, విఠల్, శైలేశ్, కె.రాము, బాచి. శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఇచ్చిన అనుమతికి విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారని, సదరు నిర్మాణం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పందించకపోతే జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

అసిస్టెంట్ డైరెక్టర్ ఎండీ షైఫా బేగంకు

గౌరవ డాక్టరేట్ ప్రదానం

మలేరియా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఎండీ షైఫా బేగంకు గౌరవ డాక్టరేట్‌ను అందజేస్తున్న ప్రగతి ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ మహ్మద్ ఆరిపుద్దీన్

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 19: ఇటు ప్రభుత్వ ఉద్యోగిగా ..అటు సామాజిక సేవలో భాగస్వామ్యమవుతున్న మలేరియా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఎండీ షైఫా బేగంకు గౌరవ డాక్టరేట్ వరించింది.ఈ మేరకు చెన్నయ్‌లో గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆమె చేస్తున్న సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసింది.చెన్నయ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రగతి ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ మహ్మద్ ఆరిపుద్దీన్ ఆమెకు గౌరవ డాక్టరేట్ ,ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేసిన సేవలకు ప్రతిఫలంగా గౌరవ డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందన్నారు. తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను అందించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, సెప్టెంబర్ 19 : స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోరారు. గురువారం మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జేజే మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోల్నాక డివిజన్ పెరెల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో పలు రకాల వ్యాధి గ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. దాంతోపాటు పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జేజే మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గోల్నాకలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ , చిత్రంలో కార్పొరేటర్లు

చిక్కడపల్లి,సెప్టెంబర్19: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేంద్ర బీజేపీ ఇచ్చిన పిలుపు మేరకు 'సేవా పక్వాడ' కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ డివిజన్‌లోని అశోక్‌నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ కార్పొరేటర్లు పావని వినయ్‌కుమార్, రచన శ్రీలతో కలిసి రక్తదాన శిబిరంను ప్రారంభించారు. ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు మద్దూరి శివాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోబీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పూస రాజు, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రమేశ్ రామ్, రాష్ట్ర నాయకుడు భరత్ గౌడ్, వెంకటేశ్ పరిమళ్, శ్రీనివాస్ యాదవ్, సాయించంద్, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గురువారం వాటర్‌వర్క్స్ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్-1 విజయరావును కలిసి అంబర్‌పేట నియోజకవర్గంలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.11 కోట్ల ప్రతిపాదనలు అందజేశారు. వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డీఓపీ నిధుల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.

– అంబర్‌పేట, సెప్టెంబర్ 19

బీసీల రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, తదితరులు

కాచిగూడ,సెప్టెంబర్ 19: జనాభా దామాష ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు.గురువారం కాచిగూడలో బీసీ, కుల సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కుమారస్వామి హాజరై మాట్లాడుతూ బీసీ సమస్యల సాధనకై త్వరలో వేలాది మందితో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం లాగా బీసీ పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్‌ను రూ.5 వేలకు పెంచాలి

పీఎఫ్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ కార్మికులు

కాచిగూడ,సెప్టెంబర్ 19: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.1000 నుంచి రూ.5 వేల వరకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో గురువారం బర్కత్‌పురలోని ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాంరెడ్డి, ఎస్.కృష్ణమూర్తి మాట్లాడుతూ కార్మికుల కుటుంబాల పొట్టకొడుతూ, హక్కులను కాలరాస్తుందని వారు ధ్వజమెత్తారు. కార్మికుల మనోభావాలను గ్రహించి పెన్షన్‌ను రూ.5వేల వరకు పెంచాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు హెల్త్‌కార్డులు, రైలు, బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం కార్మికుల డిమాండ్లను బర్కత్‌పుర పీఎఫ్ కమిషనర్‌కు భారతీయ మజ్దూర్ సంఘ్ కార్మికులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు భూమయ్య,వెంకటేశం, దినకర్‌రావు, మురళి,శ్రీహరి,ఏజీ రెడ్డి,విశ్వనాథం, వీరయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలి

ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం సెప్టెంబర్ 19: ప్రజలకు సమస్యలు లేకుండా అధికారులు పనిచేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. గురువారం టోలిచౌకిలో ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ పర్యటించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. నీరు, విద్యుత్,రోడ్లు,డ్రైనేజీలకు సంబంధించిన టోలిచౌకి ,ఎండీలైన్స్,నానల్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

క్రీడాకారులకు సత్కారం

పారా త్రోబాల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో 3వ పారా త్రోబాల్ ఛాంపియన్‌షిప్ క్రీడా కారులకు గురువారం సత్కార కార్యక్రమం జరిగింది. ప్రోగాం చీఫ్ సయ్యద్ అలందర్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు సుమన్ పాల్గొని క్రీడాకారులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులపైన క్రీడాకారులు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ పథకాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టి.సంజీవయ్య, ఎస్ బాబు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.– చిక్కడపల్లి, సెప్టెంబర్ 19

అఫ్జల్‌సాగర్-2 అంగన్‌వాడీలో .. అన్నప్రాసన

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ అఫ్జల్‌సాగర్-2 అంగన్‌వాడీలో పోషణ మాసం సందర్భంగా గురువారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేణుక ,ఏఎన్ఎం మాధవి,ఆశ,చంద్రకళ,అంగన్‌వాడీ టీచర్ ప్రీతిలతో కలిసి చిన్నారులకు అన్నప్రాసనం చేశారు. అదేవిధంగా బాలింతలకు పోషక ఆహారంపై పలు సూచనలు చేశారు.

– మెహిదీపట్నం సెప్టెంబర్ 19

కళలు, కళాకారులను పరిరక్షించుకోవాలి

49వ అఖిల భారత సంగీత, నృత్య పోటీలను ప్రారంభించిన వక్తలు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 19: నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో 49వ అఖిల భారత సంగీత, నృత్య పోటీలు నాంపల్లిలో గల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ అలాశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఎన్ఎన్ఎస్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్‌పర్సన్ యు.వి.ఎల్ ఆనంద అధ్యక్షతన జరిగిన ఈ సభలో ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ జి. వసుంధర, భారత్ బయోటెక్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ టి. శ్రీనివాస్, రూట్స్ కొల్జియమ్ చైర్మన్ పి.భిక్షపతి, నృత్య గురువు వి.ఆనందమోహన్ పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారులతో పాటు మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, బీహర్ ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక 384 మంది కళాకారులు ఈ పోటీలకు హాజరైనట్లు నిర్వాహకుడు విజయ్‌కుమార్ తెలిపారు. జాతీయ సమగ్రతను ప్రోత్సహించడం, భారతీయ లలిత కళలను వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో 48 ఏండ్లుగా పోటీలు నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నుండి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నృత్య కళల పోటీలు, సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో సంగీత పోటీలు కొనసాగుతాయని వివరించారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో 26న ముగింపు సభలో గురువులు, కళాకారులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు.

నిజాం రాచరికంపై పోరాడింది కమ్యూనిస్టులే

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య

చిక్కడపల్లి,సెప్టెంబర్19 : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడింది కమ్యూనిస్టులే అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం వార్సికోత్సవాల సందర్భంగా గురువారం ట్యాంక్‌బండ్ పై ఉన్న మగ్ధూమ్ మొహియుద్దీన్ విగ్రహం నుంచి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విగ్రహం వరకు సీపీఎం బైక్ ర్యాలీ నిర్వహించింది. ర్యాలీని ప్రారంభించిన వీర య్య మాట్లాడుతూ స్వాంతంత్ర్య పోరాటంలో,నిజాం వ్యతిరేక పోరాటంలో ఎలాం టి భాగస్వామ్యం లేని ఆర్ఎస్ఎస్, బీజేపీలు రాజకీయ ప్రయోజనాల కోసం మతవిద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జి. నర్సింహారావు, నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్ రావు, ఎంవెంకటేశ్, మహేందర్, దశరథ్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రిబ్యూషన్ లేకుండానే వైద్య సదుపాయాలు కల్పించాలి

చిక్కడపల్లి,సెప్టెంబర్19 : పెన్షనర్లకు కాంట్రిబ్యూషన్ లేకుండానే వైద్య సదుపాయాలు కల్పించాలి తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రెటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నారాయణ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. చిక్కడపల్లిలోని అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సి.నారాయణ రెడ్డి మాట్లాడారు. ప్రజలకు, ఉద్యోగులకు, పెన్షనర్లందరికీ అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాల్సి బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పెన్షనర్ల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఈపీఎఫ్ పెన్షనర్లకు వారి పెన్షన్ బట్టి ఆసరా పెన్షన్ మంజూరు చేయాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి నాగేశ్వర రావు, ఉపాధ్యక్షుడు రంగయ్య, మీడియ కన్వీనర్ గడ్డం అశోక్ ,నాయకులు అరుణ, సీతారాం, బ్రహ్మచారి, కృష్ణారావు, వి.కృష్ణమోహన్,జగదీశ్వర్, బాలరాజు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సురవరం ప్రతాప్‌రెడ్డికి నివాళి

చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా గురువారం చరిత్రకారుడు సురవరం ప్రతాప్‌రెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సురవరం ప్రతాప్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రమణ వెలమకన్ని, గరిమెళ్ళ సీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, సెప్టెంబర్ 19

వేర్వేరు రైల్వే ఘటనల్లో ఇద్దరి మృతి

కాచిగూడ, సెప్టెంబర్ 19: పట్టాలు దాటుతుండగా ఎలహంక రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య కథనం ప్రకారం.. గుర్తు తెలియని ఓ యువకుడు (35)గురువారం ఫలక్‌నామా- బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా.. అదే సమయంలో వచ్చిన ఎలహంక రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు.మృతుడి వివరాల కోసం 9948695948 లో సంప్రదించాలని కోరారు.

మరో ఘటనలో..

గుర్తు తెలియని ఓ యువకుడు (25) ఫలక్‌నామా- బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని, గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి వివరాల కోసం 9948695948లో సంప్రదించాలని కాచిగూడ రైల్వే పోలీసులు సూచించారు.

బుర్ర కథ పుస్తకావిష్కరణ

బుర్ర కథలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్త ఏనుగు నరసింహారెడ్డి, తెలుగు చైతన్య సమితి అధ్యక్షుడు పి. బడేసాబ్

రవీంద్రభారతి,సెప్టెంబర్ 19 : దామోదర సంజీవయ్య ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు హరిజన ,గిరిజన,వెనుకబడిన వర్గాలపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారని ప్రముఖ సాహితీవేత్త ఏనుగు నరసింహారెడ్డి అన్నారు.తెలంగాణ భాషా సాంస్కృతిక ,పాలడుగు నాగయ్య కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో పాలడుగు నాగయ్య రచించిన బుర్ర కథ పుస్తకావిష్కరణ సభ రవీంద్రభారతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏనుగు నరసింహారెడ్డి పాలడుగు నాగయ్య రచించిన బుర్ర కథలు పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ బహుజనుల అభ్యున్నతికి దామోదర సంజీవయ్య సీఎంగా ఉన్నప్పుడు ఎంతో కృషిచేశారన్నారు. ఈ పుస్తకావిష్కరణ సభకు గంటా మనోహర్‌రెడ్డి, నాళేశ్వరం శంకరం, కోటేశ్వరరావు, తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి. బడేసాబ్,పాలడుగు నాగయ్య కళాపీఠం చైర్‌పర్సన్ పాలడుగు సరోజినీ దేవి, దామోదర నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్టాన్లీ కళాశాలలో ఇంటర్నేషనల్

యూనివర్సిటీ ఎక్స్ పో- 2024

ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్న వారిని ప్రోత్సహించడంలో స్టాన్లీ కళాశాల ఎల్లప్పుడు ముందుంటుందని కళాశాల చైర్మన్ కృష్ణారావు అన్నారు. స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ విమెన్ కళాశాల ప్రాంగణంలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఎక్స్‌పో-2024 పేరుతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న క్రిష్ణారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 30కి పైగా ఉన్న ప్రతిష్టాత్మకమైన విశ్వ విద్యాలయాల ప్రతినిధులను ఒక చోట చేర్చిందన్నారు. ప్రపంచంలోని ఉన్నత విద్యా అవకాశాలపై విద్యార్థులకు జ్ఞానం అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ ఏ. వినయ్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ సత్య ప్రసాద్ లంక, హెచ్ఎస్‌సీ కన్వీనర్ డాక్టర్ జి. శ్రీలత తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్

ఏఐటీయూసీ పోరాటాలతోనే..

పెరిగిన జీతాలు

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 19: బస్తీ దవాఖానలలో విధులు నిర్వహిస్తున్న సపోర్టింగ్ స్టాఫ్‌కి వేతనాలు పెంచడం ఏఐటీయూసీ పోరాటాల ఫలితమేనని ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు ఎం నరసింహ, ప్రధాన కార్యదర్శి రామ రాజేష్‌ఖన్నాలు అన్నారు.ఈ మేరకు కోటిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్‌కు జీవో నంబర్ 60 ప్రకారం రూ.15 వేల 600లకు వేతనాన్ని పెంచడాన్ని ఏఐటీయూసీ హర్షిస్తుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్‌కి రాబోయే పీఆర్‌సీ విడుదలైన సందర్భంగా రెగ్యులర్ బేసిక్ వేతనాన్ని అమలు చేసి న్యాయం చేయాలన్నారు. రెగ్యులర్ వేతనాన్ని చేసేంత వరకు ఏఐటీయూసీ న్యాయ పోరాటం చేస్తుందన్నారు.బస్తీ దవాఖాన సపోర్టింగ్ స్టాఫ్‌కు వేతనాన్ని పెంచినందుకు గాను ప్రభుత్వానికి,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు,వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దానం నాగేందర్ క్షమాపణ చెప్పాలి

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 19: పార్లమెంట్ సభ్యురాలు,సినీ నటి కంగనా రనౌత్‌పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉప సంహరించుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పా రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానం చౌరస్తాలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినీ నటి,పార్లమెంట్ సభ్యురాలు కంగనా రనౌత్‌పై చేసిన వ్యాఖ్యలను దానం నాగేందర్ తక్షణమే ఉపసంహరించుకొని,క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానం చౌరస్తాలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ మహిళలు

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా..నాంపల్లి,కార్వాన్ నియోజకవర్గాలలో గురువారం ముస్లింలు మిలాద్ ఉన్ నబీ పండుగను భక్తి,శ్రద్ధలతో జరుపుకున్నారు.దక్షిణ,పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ పర్యవేక్షణలో ఏసీపీ సయ్యద్ ఫయాజ్,మునావర్,వెంకటరెడ్డిలు బందోబస్తును నిర్వహించారు. – మెహిదీపట్నం సెప్టెంబర్ 19 :



అంబర్ పేట డివిజన్ పటేల్‌నగర్ బిలాల్ మజీద్ వద్ద గురువారం నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.–గోల్నాక

బీజేపీ నాయకులను చితకబాదిన

పోలీసులపై చర్యలు తీసుకోండి

-ఈస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయం ముందు బీజేపీ నేతల ధర్నా

అంబర్‌పేట, సెప్టెంబర్ 19: నిమజ్జనం రోజు గోల్నాక డివిజన్ నెహ్రూనగర్‌కు చెందిన ఉమామహేశ్వర యూత్ అసోసియేషన్ వినాయక నిర్వాహకులు బి.రంజిత్‌రెడ్డి, రమణముదిరాజ్‌లను చితకబాదిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు గురువారం ఈస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్. గౌతంరావు, ప్రధాన కార్యదర్శి సి.కృష్ణాగౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏడెల్లి అజయ్‌కుమార్, పి.గోవర్ధన్‌రెడ్డి, ఎ.యశ్వంత్, కె.ఎ. బాబు, నర్సింగ్‌రావు, సి.కృష్ణ, లక్ష్మణ్, కె.రాంచందర్‌గుప్త, పెంటం రాజు, క్షీర్‌సాగర్, కృష్ణకుమార్ తదితరులు ఆందోళన చేశారు. పోలీస్ జులూం నశించాలి అంటూ నినదించారు. అడిషనల్ డీసీపీ జె.నర్సయ్య వారిని సముదాయించి పంపించారు.

ఈస్ట్‌జోన్ డీసీపీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

PUBLIC NOTICE

Notice is hereby given on behalf of my client Mrs. I. Sujatha W/o. I. Jaipal Reddy that the Original sale deed No. 1290 of 1997, pertaining to the property bearing MCH No. 11-6-434/C/189 admeasuring 240 sq.yds situated at Maruti Nagar, Jaffarguda, Hyderabad and bounded by North: Neigh. House No. 13-6-434/C/100; South: Neigh. House No. 13-6-434/C/98; East: Neigh. House No. 13-6-434/C/102; West: road, executed on 28-08-1997; between Mrs. GurralaVijaya and Mr. IngulaJayapal Reddy registered before the office of Joint Sub-Registrar Golconda has been misplaced and not traceable yet. Further it is hereby informed that Mrs. I. Sujatha W/o. I. Jaipal Reddy is the absolute owner and peaceful possessor of the property and **the aforesaid property were mortgaged for the credit facilities availed by M/s. SandorMedicaidsPvt to State Bank Of India, SME Saifabad Branch, Hyderabad.**

If anybody made any transaction basing on the aforesaid documents and those transactions are null and void.

If anybody found the aforesaid documents and the same may be delivered to the below mention address and they will be rewarded suitably.

HYDERABAD
DATED: 19-09-2024

Sd/- **VIJAYA SATRI**
Advocate
H.NO. 6-3-252/144/18/1, Ramakrishna Nagar, Erramanzil Colony, Hyderabad-500082. **Cell No. 8885078234**
Mail: vijayasatri@yahoo.com